**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 22.05.2024** **సమయం: 07:05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చివరి రెండు విడతల పోలింగుకు సంబంధించి ప్రధాన పార్టీల నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తర్ ప్రదేశ్ లో రెండు చోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

3. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ నేడు ఇరాన్ కు వెళుతున్నారు. ఇరాన్ అధ్యక్షుడు రైసీ అంత్యక్రియల్లో ఆయన పాల్గొంటారు.

4. ఐపీఎల్ పోటీల్లో భాగంగా అహ్మదాబాద్ లో జరిగిన మ్యాచ్ లో కోల్క్ కతా నైట్ రైడర్స్ జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టును ఓడించి ఫైనల్ కు చేరుకుంది.

---------------

**WB- AMIT SHAH & JP NADDA**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మిగిలిన రెండు విడతల ఎన్నికల కోసం అన్ని పార్టీల నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు రెండు సభల్లో పాల్గొంటారు.  బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పశ్చిమ బెంగాల్ లోని ఉత్తర, దక్షిణ కోల్ కతా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పశ్చిమ బెంగాల్ లోని కాంతి, ఘటాల్, పురులీయా, బంకురా నియోజక వర్గాల్లో పర్యటిస్తారు. నిన్న వారణాశిలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్ష ఇండి కూటమిపై విమర్శలు చేశారు. ఇండి కూటమి మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించిందని మోదీ ఆరోపించారు. సమాజ్ వాదీ, కాంగ్రెస్ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హర్యానా, పంజాబ్ అభివృద్ధిలో వెనుకబడ్డాయని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఛండీఘర్ లో ఆరోపించారు. మరోవైపు ఢిల్లీలో లోక్ సభ ఎన్నికలకు మూడు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. దీంతో నేతల ప్రచారాలు ఊపందుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారకలో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఢిల్లీలో ప్రచారం చేయనున్నారు.

(NSD)

---------------

**UP RALLIES**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ఉత్తర్ ప్రదేశ్ లోని బస్తీ, శ్రవస్తీ నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల సభల్లో పాల్గొంటారు. యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ సుల్తాన్ పూర్, బలరాంపూర్, సిద్ధార్థ్ నగర్ తదితర నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. బీఎస్.పీ అధ్యక్షురాలు మాయావతి సుల్తాన్ పూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అజంఘడ్ లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

(NSD)

---------------

**EVE. PM UP PROGRAM:**

బహుజన సమాజ్ వాదీ, సమాజ్ వాదీ పార్టీలు నేరస్తులను సమర్థిస్తున్నాయని ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నేత నరేంద్ర మోదీ ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్రాజ్ జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో విమర్శించారు. ఈ పార్టీల హయాంలో గత ప్రభుత్వ పాలనలో మాఫియా, నేరస్తుల ముఠాలు విచ్చలవిడిగా పేద ప్రజల దగ్గర నుంచి స్థలాలను యదేచ్ఛగా ఆక్రమించుకునే వారని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరూ జైళ్ళలో ఉన్నారని మోద అన్నారు. ప్రయాగరాజ్ నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి నీరజ్ త్రిపాఠి, ఫూల్ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ప్రవీణ్ పటేల్ కు మద్దతుగా ప్రధానమంత్రి ప్రచారం నిర్వహించారు. వారణాసిలో 25 వేల మంది మహిళలతో నిర్వహించిన సమావేశంలో మోదీ పాల్గొన్నారు. సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన మాతృ శక్తి సమ్మేళనం లో కూడా మోదీ పాల్గొన్నారు.

(NSD)

---------------

**JHARKHAND-RAJNATH SINGH-RALLY:**

ఝార్ఖండ్ లో జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలోకి వచ్చాక, రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేకపోగా, అవినీతి పెరిగిందని రక్షణ మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు రాజ్ నాథ్ సింగ్ విమర్శించారు. పార్టీ అభ్యర్థి dhullu మహతోకి మద్దతిస్తూ, బొకారోలో ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ అవినీతిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ ఝార్ఖండ్ కి ముగ్గురు ముఖ్యమంత్రులను అందించిందని, వారిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా అవినీతికి పాల్పడితే వారికి పార్టీలో ఎలాంటి స్థానం ఉండదని, వారు కూడా జైలు పాలు అవుతారని ఆయన అన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి, ఝార్ఖండ్ ను ప్రత్యేక రాష్ట్రంగా చేసి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారని కూడా రాజ్నాథ్ సింగ్ గుర్తు చేశారు.

(NSD)

---------------

**JHARKHAND-SINHA- NOTICE**:

ఝార్ఖండ్లో హజారీ బాగ్ లో ప్రస్తుత బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా ఎన్నికల్లో ఓటు వేయనందుకు రాష్ట్ర బిజెపి ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. చత్ర కోడర్మ, హజారీబాగ్ పార్లమెంటరీ స్థానాలకు ఐదో విడత పోలింగ్లో ఎన్నికలు జరిగాయి. జయంత్ సిన్హా తన ఓటు హక్కు వినియోగించుకోకపోవడం వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతిన్నదని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహో నోటీసు జారీ చేశారు. షోకాజ్ నోటీసుకు జవాబు ఇచ్చేందుకు జయంత్ సిన్హాకు రెండు రోజులు గడువు ఇచ్చారు. మరోవైపు జయంత్ సిన్హా తండ్రి మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా తన భార్యతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

(NSD)

---------------

**AAP MLA-BJP:**

పంజాబ్ కి చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఎమ్మెల్యే జగ్బీర్ సింగ్ బ్రార్ భారతీయ జనతా పార్టీలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చూగ్ సమక్షంలో న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను పార్టీలో చేర్చుకున్నారు.

(NSD)

---------------

**SISODIA CUSTODY:**

ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్ కేసుకి సంబంధించి ఢిల్లీ మాజీ ఉప ముఖమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియా నిర్బంధాన్ని ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్ట్ ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించింది. ఈ కేసులో తదుపరి విచారణ ఈనెల 31వ తేదీన జరుగుతుంది. గత ఏడాది ఫిబ్రవరి 26వ తేదీన సిబిఐ అరెస్ట్ చేసిన నాటి నుంచి సిసోడియా న్యాయ నిర్బంధంలో ఉన్నారు. అనంతరం ఆయనను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రేట్ అరెస్టు చేసింది. కేసు విచారణలో అభియోగాలు నమోదు చేసే ప్రక్రియను నిందితుడు ఆలస్యం

జరిగేలా ప్రయత్నం చేస్తారని అంటూ ఈడి సిబిఐ ఆయనకు బెయిల్ ఇవ్వరాదని వాదిస్తున్నాయి. సిసోడియా బెల్ పిటిషన్ ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు పరిశీలనలో కూడా ఉంది.

(NSD)

---------------

**CRUDE OIL:**

అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఒక డాలర్ మేరకు తగ్గాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం వల్ల వడ్డీ రేట్లు మరి కొంతకాలం అధికంగా ఉంటాయన్న పెట్టుబడిదారుల అంచనాలను తలకిందులు చేస్తూ ఈ ధరలు తగ్గాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ ధర 1.55 డాలర్ల మేరకు తగ్గి రెండు డాలర్ల 41 సెంట్ల వద్ద నిలవగా వెస్ట్ texas ఇంటర్మీడియట్ ముడి చమురు ధర 1.68% తగ్గి 78 డాలర్ల 46 సెంట్లు వద్ద నిలిచింది.

(NSD)

---------------

**EU-AI RULE:**

యూరోపియన్ యూనియన్ లో మంత్రులందరూ ఎట్టకేలకు కృత్రిమ మేధస్సు చట్టానికి ఏకగ్రీవంగా తుది ఆమోదం తెలియజేశారు. ఉపాధి కల్పనా చట్టాల అమలు మొదలైన హై రిస్క్ పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ చట్టాన్ని రూపొందించారు కృత్రిమ మేధస్సు సాంకేతిక పరిజ్ఞానం ఇంకా ఆవిర్భావ దశలో ఉండగానే దానివల్ల తలెత్తే ప్రమాదాలను ముందుగా ఊహించి కృత్రిమ మేధస్సు నియంత్రణకు అంతర్జాతీయ ఎజెండాను రూపుదిద్దేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని యూరోపియన్ యూనియన్ మంత్రులు భావిస్తున్నారు. కొన్ని రకాల పరిస్థితుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగానికి కొన్ని ప్రమాణాలు నిబంధనలు పాటించవలసి ఉంటుంది.

(NSD)

---------------

**VICE-PRESIDENT**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ నేడు ఇరాన్ కు వెళుతున్నారు. ఇరాన్ అధ్యక్షుడు రైసీ

అంత్యక్రియల్లో ఆయన పాల్గొంటారు. ఈ నెల 19న ఇరాన్ అధ్యక్షుడు రైసీ, విదేశాంగమంత్రి హుసేన్ అమీర్ సహా ఇతర అధికారులు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. మరోవైపు విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ కొత్తఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించారు. ఇరాన్ అధ్యక్షుడు రైసీకి నివాళులర్పించారు.

(NSD)

---------------

**NT. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా అహ్మదాబాద్ లో నిన్న జరిగిన మ్యాచ్ లో కోల్క్ కతా నైట్ రైడర్స్ జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్ కు చేరుకుంది. హైదరాబాద్ నిర్దేశించిన 160 పరుగుల విజయ లక్ష్యాన్ని కోల్ కతా జట్టు 13.4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి సాధించగలిగింది. శ్రేయస్ అయ్యర్ 58 పరుగులు, వెంకటేష్ అయ్యర్ 51 పరుగులు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 19.3 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. రాహుల్ త్రిపాటీ 55 పరుగులు చేశాడు. నేడు అహ్మదాబాద్ లో రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలేంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. మ్యాచ్ లో విజేత సెకండ్ క్వాలీఫైయర్స్ మ్యాచ్ లో ఎల్లుండి సన్ రైజర్స్ జట్టుతో తలపడుతుంది. ఈ నెల 26న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

(NSD)

---------------

**VISHNU::DIVYA TSP-I 21.05.2024**

**WB- AMIT SHAH & JP NADDA**

Senior BJP leader and Home and Cooperative minister Amit Shah will visit West Bengal tomorrow for election campaign. He will join a public meeting in Kanthi Lok Sabha constituency. Later he will join three public meetings in Ghatal, Purulia and Bankura in support of party's Lok Sabha candidates.

BJP national president J P Nadda will attend public meetings in support of party's Kolkata Uttar and Kolkata Dakshin Lok Sabha constituencies in West Bengal tomorrow. Later he will join a road show in support of party's Barasat Lok Sabha candidate.

**<><><> KALYAN LAHA/KOLKATA/MAIL/0107 HRS**

**NT. IPL CRICKET**

In IPL Cricket, Kolkata Knight Riders, KKR defeated Sunrisers Hyderabad, SRH to book a place in the final with a convincing eight wicket win, at the Narendra Modi Stadium in Ahmedabad, this evening. KKR successfully surpassed the target of 160 set by SRH, reaching 164 for two in just 13.4 overs. Skipper Shreyas Iyer with 58 runs from 24 balls and Venkatesh Iyer with 51 runs off 28 balls, remained unbeaten for KKR.

Earlier, opting to bat first, Hyderabad were bowled out for 159 in 19.3 overs. Rahul Tripathi was the top scorer for Hyderabad, scoring 55 runs from 35 balls. For Kolkata, Mitchell Starc took three wickets. Starc was adjudged the Player of the Match.

Tomorrow, Rajasthan Royals will take on Royal Challengers Bengaluru in the Eliminator at the same venue. The winner of the Eliminator will face SRH in the Second Qualifier on Friday. While the final match will be played on Sunday.

**VISHNU TSP-I 21.05.2024**

**AAP-BJP**

The Aam Admi Party today came down on BJP for allegedly using Prevention of Money Laundering (PMLA) law as a weapon against the opposition. Briefing media in New Delhi, Senior AAP leader, Atishi said that the alleged liquor scam in Delhi is a conspiracy of the BJP to break the Aam Aadmi Party. Expressing displeasure at the Delhi High Court's rejection of the bail plea of Senior AAP leader Manish Sisodia, She alleged that the BJP government is using the Central investigating agencies to hatch a political conspiracy. She alleged that the entire case is based on statements taken under pressure.**(S/B ATISHI) https://x.com/AtishiAAP/status/1792914371292586216**

**<><><> ARPITA/2315 HRS**

**PKM/SK FSP-I 22.05.2024**

**UP RALLIES**

In Uttar Pradesh, star campaigners of different political parties will campaign for the sixth and seventh phase of elections.

Prime Minister and Senior BJP leader Narendra Modi will address political rallies in Basti and Shravasti constituencies. BJP leader and Chief

Minister of Uttar Pradesh, Yogi Adityanath will campaign in Jaunpur, Basti, Sultanpur, Siddharth Nagar and Balrampur districts, while BJP leader and Chief Minister of Madhya Pradesh, Mohan Yadav will campaign in Maharajganj, Kushinagar and Jaunpur.

Bahujan Samaj Party Chief, Mayawati will campaign in Sultanpur, while Samajwadi Party Chief, Akhilesh Yadav will address a rally in Azamgarh district.

**<><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0629**

Vice-President Jagdeep Dhankar will visit the Islamic Republic of Iran today. During his visit, He will attend the official ceremony to pay condolences on the tragic demise of Iranian President Dr. Seyyed Ebrahim Raisi, Foreign Minister Dr. Hossein Amir-Abdollahian and other Iranian officials in a helicopter crash on the 19th of May.

Meanwhile, External Affairs Minister Dr. S. Jaishankar visited Embassy of the Islamic Republic of Iran in New Delhi yesterday to convey India’s condolences on the tragic loss. In a social media post, Dr Jaishankar said, they will always be remembered as friends of India who contributed immensely to the growth of the India-Iran relationship.

<><><>

Campaigning for remainig two phases of Lok Sabha Elections is in full throttle as top leaders hold marathon rallies in the poll bound states.

Prime Minister and Senior BJP leader Narendra Modi yesterday said that I.N.D.I. Alliance is anti-women and they oppose reservation for the women. Addressing a women only gathering in his parliamentary constituency Varanasi, PM said that women were not safe during the regime of Samajwadi Party and Congress but now under Yogi Adityanath leadership in UP, women are more safe and secure. He will address two more rallies in Uttar Pradesh today.

On the other hand, Congress President Mallikarjun Kharge addressed a Press Conference in Chandigarh yesterday. He said, Haryana and Punjab are considered quite prosperous, but still unemployment and inflation is at its peak in these states. Samajwadi party chief Akhilesh Yadav also addressed a political rally in Bhadohi in support of TMC candidate Lalitesh Pati Tripathi yesterday. He said that BJP is not going to win even 140 seats in the country.

<><><>

Meanwhile, in the national capital, high voltage campaigning is in full swing. With only three days left for the Delhi voters to decide the fate of candidates, prominent leaders from all parties are holding election rallies today, to garner support from the voters.

Adding to the momentum, Prime Minister Narendra Modi and Congress President Mallikarjun Kharge will address election rallies in Delhi. Mr. Modi will address a public meeting in Dwarka in favour of BJP candidate Kamaljeet Sehrawat, while Congress President Mallikarjun Kharge will attend a public meeting at Bhalswa Dairy. Mr. Kharge will woo the voters in favour of party candidate Udit Raj.

<><><>